Mr. R Manoj Kumar (17H61E0071) MBA participated in Eenadu Eetharam state level contest and won

1st at college level
2nd at district level and
1st at state level.








రాష్ట్ర స్థాయి పరీక్షకు ఎంపికైన విద్యార్థులు

# సందడిగా 'విజయం మీ గుప్పిట్లో'

## 'ఈనాడు ఈతరం క్లబ్', జిల్లెట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆప్టిట్యూడ్ పరీక్ష

**అమీర్‌పేట, న్యూస్‌టుడే:** విద్యార్థుల భవిష్యత్తు అవసరాలు, ఉపాధి శిక్షణ, గ్రూమింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం కోసం 'ఈనాడు-ఈతరం క్లబ్', జిల్లెట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం 'విజయం మీ గుప్పిట్లో' పేరిట నిర్వహించిన జిల్లా స్థాయి యోగ్యతా(ఆప్టిట్యూడ్) పరీక్ష సందడిగా సాగింది. బేగంపేట రైల్వేస్టేషన్ సమీపంలోని కలోరమ ప్రింటర్స్ కార్యాలయంలో నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర కోర్సులు అభ్యసిస్తున్న ఫైనలియర్ విద్యార్థులు హాజరయ్యారు. ఆయా కళాశాలల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో ఎంపికైన విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్ర స్థాయి పరీక్షకు ఎంపికైన వారిని నిర్వాహకులు వెంటనే ప్రకటించారు.

**ఎంపికైంది వీరే..:** జిల్లా స్థాయి ఆప్టిట్యూడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారిని ఈనాడు ఈవెంట్స్ సీనియర్ మేనేజర్ సాధన బసంగర్ ప్రకటించారు. ఇబ్రహీంపట్నంకు చెందిన జి.ధన్‌రాజు(ప్రథమ), ఘట్‌కేసర్‌కు చెందిన ఆర్.మనోజ్‌కుమార్(ద్వితీయ), గండిపేట్‌కు చెందిన జె.గోపీనాథ్, సిద్దిపేటకు చెందిన పి.జగన్ నాయక్(తృతీయ)లు రాష్ట్ర స్థాయి పరీక్ష రాయనున్నారు. వీరిని నిర్వాహకులు అభినందించారు.


Winner Certificate




విజేతలను అభినందిస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి రామచంద్రం, నిర్వాహకులు

# విద్యార్థుల గుప్పిట్లో విజయం

- ఆరుగురికి ఈనాడు-ఈతరం క్లబ్, జిల్లెట్ గార్డ్ 'విజయం మీ గుప్పిట్లో' అవార్డులు
- రాష్ట్ర స్థాయిలో వ్యక్తిత్వ వికాస పోటీల్లో రాణింపు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: 'ఈనాడు-ఈతరం క్లబ్', జిల్లెట్ భాగస్వామ్యంతో నిర్వహించిన 'విజయం మీ గుప్పిట్లో..' వ్యక్తిత్వ వికాస పోటీ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు విజేతలుగా నిలిచి, రాష్ట్ర స్థాయి ప్రతిభా అవార్డులు గెలుచుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 300 ఇంజినీరింగ్, ఎంబీఏ, డిగ్రీ కళాశాలలకు చెందిన 900 మంది విద్యార్థులకు పలు దఫాలుగా సామర్థ్య పరీక్షలు నిర్వహించగా తుది పరీక్షకు 64 మంది ఎంపికయ్యారు. వీరికి శనివారం హైదరాబాద్‌లో కత్రియా హోటల్‌లో తుది పరీక్షలు నిర్వహించారు. ఇందులో తెలంగాణ నుంచి ఆర్. మనోజ్‌కుమార్, సాయిపృథ్వీ, పి.శ్రీరామ్, ఆంధ్రప్రదేశ్ నుంచి కె.వైష్ణవి, బి.సంధ్య, జి.క్రాంతికుమార్ వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి రామచంద్రం హాజరై బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ.. పట్టభద్రుల్లో ముఖ్యంగా ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారిలో కేవలం 20శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. నైపుణ్యాలు పొందలేని యువతకు ఉపాధి అవకాశాలు లభించడం లేదని అన్నారు. ఉద్యోగ సాధన వరకే లక్ష్యాన్ని పరిమితం చేయకుండా, పరిశ్రమలు నెలకొల్పే స్థాయికి ఎదగాలన్నారు. 'విజయం మీ గుప్పిట్లో' అవగాహన కార్యక్రమం ద్వారా రెండు రాష్ట్రాల్లోని విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్న 'ఈనాడు'ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి హాజరైన ప్రొ.శ్రీనాథచారి మాట్లాడుతూ.. నైపుణ్యాలకు, ప్రతిభకు చాలా తేడా ఉందని అన్నారు. ప్రతిభ పుట్టుకతో వస్తే నైపుణ్యాలు నేర్చుకుంటే వస్తాయని తెలిపారు. ఓయూ వీసీ రామచంద్రం విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉస్మానియా ఓఎస్డీ క్రిష్ణారావు, జిల్లెట్ సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.